క్లుప్తంగా

ఆలయ అభివృద్ధికి చర్యలు

ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

యాలాల: మండలంలోని ఎన్కెపల్లి శివారులోని మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి తన కృషి చేస్తానని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో ఆయన పాల్గొని పూజలు చేశారు. ప్రతి ఏటా భక్తి ప్రపత్తుల మధ్య ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎమ్మెల్యేతో పాటు సొసైటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు భీమప్ప, ఆలయ వ్యవస్థాపకుడు పూజారి కిష్టప్ప, నాయకులు సంపత్ కుమార్, హన్మంతు ముదిరాజ్, మహిపాల్‌రెడ్డి, ఎల్లప్ప ఉన్నారు.

నూతన నియామకం



సురేశ్‌రాజ్‌ను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

బొంరాస్‌పేట: బీఆర్‌ఎస్ పార్టీ దుద్యాల మండల యువజన అధ్యక్షుడిగా లగచర్లకు చెందిన భోగమోని సురేశ్‌రాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దుద్యాల మండలంలోని గౌరారంలో జరిగిన బొంరాస్‌పేట, దుద్యాల మండలాల పార్టీ నాయకుల సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. సురేశ్‌రాజ్‌ను మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డిని సన్మానించారు. సురేశ్‌రాజ్ మాట్లాడుతూ.. ప్రజల పక్షాన పార్టీ గొంతుకగా నిలిచి ప్రశ్నిస్తానని అన్నారు. ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

వీధినాటక బృందానికి ఆర్థిక సాయం



నాటక బృందానికి నగదు అందజేస్తున్న నాయకులు

యాలాల: మండలంలోని ముద్దాయిపేటలో గతవారం రోజులుగా కొనసాగుతున్న లక్ష్మీచెన్నకేశవ వీధినాటక బృందానికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి రూ.11వేల ఆర్థిక సాయం అందజేశారు. శనివారం రాత్రి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాటక నిర్వహణ బృందానికి అందించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. స్మార్ట్ ఫోన్ యుగంలో కూడా వీధి నాటకాలకు ప్రజల్లో ఆదరణ తగ్గకపోవడం సంతోషకరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కళాకారులు వీధి నాటక ప్రదర్శనలకు జీవం పోషిస్తుండటం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాసిద్ ఖాన్, ఆరిఫ్ హుస్సేన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నర్సింహులు ముదిరాజ్, అవుసుల రాజు, బస్వరాజ్, వెంకటయ్యగౌడ్ ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న రఘుపతిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి

మర్పల్లి: మండలంలోని కోట్‌మర్పల్లి గ్రామంలో ఆదివారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని బాలాజీ ఆస్పత్రి వైద్యాధికారులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని సిరిపురం మాజీ పీఏసీఎస్ చైర్మన్ రఘుపతిరెడ్డితో పాటు రిటైర్డ్ ఏఎస్ఐ ప్రతాప్ రెడ్డిలు ప్రారంభించారు. వైద్య శిబిరంలో పలువురు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరం విజయవంతంగా సాగింది. కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డి, రాచన్న, రమేష్, పాండు, మహేందర్, సంతోష్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రవీందర్, మధు, శ్రీకాంత్, ప్రకాశ్‌రెడ్డి, శివ ఉన్నారు.

17న రాములోరి కల్యాణం

అనంతగిరి: ఈ నెల 17న శ్రీరామ నవమిని పురస్కరించుకుని వికారాబాద్‌లోని అనంత పద్మనాభ స్వామి ఆలయంలో సీతారామచంద్రుల కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టీ పద్మనాభం, ఈఓ నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉ.11.05గంటలకు జరిగే ఈ కల్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



తాండూరు టౌన్: నివాళులర్పిస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి



తాండూరు టౌన్ పూలమాల వేస్తున్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దీప



తాండూరు టౌన్: నివాళులర్పిస్తున్న ప్రజా, విద్యార్థి, మైనార్టీ, దళిత సంఘాల నాయకులు



పూడూరు: కంకల్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



తాండూరు టౌన్: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తదితరులు

స్ఫూర్తి ప్రదాతకు

ఘన నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా సంఘాలు నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడారు. దోపిడీ, కులవివక్ష లేని సమాజ స్థాపనకు అంబేడ్కర్ ఎంతో కృషి చేశారన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థిక, సామాజిక, విద్యా రంగాల్లో ముందుకు రావాలని ఆకాంక్షించారన్నారు. భారత రాజ్యాంగాన్ని లిఖించి మహనీయుడయ్యారని కొనియాడారు.



కొడంగల్ రూరల్ : హస్నాబాద్‌లో...



పెద్దేముల్‌లో ..



దోమ : మల్లేపల్లిలో..



మర్పల్లిలో..



పూడూరు: బైక్ ర్యాలీగా వెళ్తున్న ఎంపీ ,ఎమ్మెల్యే



పరిగిలో..



కొత్లాపూర్‌లో.. .



మర్పల్లి ఎస్టీ ఆశ్రమ గురుకుల పాఠశాలలో.. .



పరిగి: నివాళులర్పిస్తున్న మహేశ్‌రెడ్డి



ధారూరు: నాగారం గ్రామంలో



కుల్కచర్ల ప్రధాన చౌరస్తాలో..



బంట్వారం: రొంపల్లిలో..



ఎన్నారంలో రక్తదాన శిబిరం



బషీరాబాద్: దామర్‌చెడ్‌లో..



కొడంగల్: పర్సాపూర్‌లో..



తాండూరు టౌన్‌లో..

అంబేడ్కర్ విజ్ఞాన భవనం నిర్మించుకుందాం

మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి

కొడంగల్ : పట్టణంలో అంబేడ్కర్ విజ్ఞాన భవనం నిర్మించుకుందామని మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. విజ్ఞాన కేంద్ర భవనానికి గతంలో వెయ్యి గజాల స్థలం కేటాయించారు. కానీ, భవన నిర్మాణం మాత్రం ప్రారంభం కాలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి ఎక్కువ స్థలం తీసుకొని భవన నిర్మాణాన్ని ప్రారంభించేలా తన వంతు కృషి చేస్తానని చెప్పారు. విజ్ఞాన భవనలో అంబేడ్కర్ జీవన చరిత్ర, మినీ లైబ్రరీ, మినీ ఫంక్షన్ హాల్, ఆటల కోసం ఇండోర్ స్టేడియం వంటి సౌకర్యాలతో భవన నిర్మాణం చేస్తే భావితరాలకు ఉపయోగపడుతుందన్నారు. అంబేడ్కర్ జయంతి రోజున అంబేడ్కర్ యువజన సంఘం నాయకుడు మాఫీ వెంకటయ్య కూతురు పుట్టిన రోజు కావడంతో జగదీశ్వర్‌రెడ్డి కేక్‌కట్ చేసి చిన్నారికి తినిపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మురహరి వశిష్ఠ, దాము, జూనియర్ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీమాత వార్షికోత్సవం



పలువురిని సన్మానిస్తున్న సంఘం సభ్యులు

పరిగి: పట్టణ కేంద్రంలో ఆదివారం వాసవీ మాత 7వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధుసూదన్ గుప్తా, కిరణ్ కుమార్‌లు మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. భక్తి మార్గంతోనే ముక్తి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వెంకటేశం, విజయ్‌కుమార్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

మండల వీరశైవ సమాజం ఏర్పాటు



బొంరాస్‌పేట: నూతనంగా ఏర్పాటైన వీరశైవ సమాజం సభ్యులు

అధ్యక్షుడిగా ఉప్పు జగదీశ్

బొంరాస్‌పేట: మండల వీరశైవ సమాజం ఆదివారం నూతనంగా ఏర్పాటైంది. కమిటీ మండల గౌరవాధ్యక్షుడుగా జంగం జగదీశ్వర్(రేగడిమైలారం), అధ్యక్షుడుగా ఉప్పు జగదీశ్(బొంరాస్‌పేట), ఉపాధ్యక్షుడిగా సామ విశ్వేశ్వర్, శెట్టి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి మిఠాయి విశ్వనాథం, కార్యదర్శులుగా తారాపురం ప్రవీణ్‌కుమార్, శెట్టి శంకర్, పత్తి విశ్వనాథం, కోశాధికారిగా శేఖరయ్య, కార్యవర్గ సభ్యుడు బస్వరాజ్, ఉమాపతి, వీరప్ప, ప్రభులింగం, రాస్నం పరమేశ్వర్, సంగమేశ్వర్, రవికుమార్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరశైవుల సమస్యల పరిష్కారం, ఐక్యతకు కృషిచేస్తామని ప్రమాణస్వీకారం చేశారు.

కమిటీల ఎన్నిక

కొడంగల్: వీరశైవ సమాజం అభివృద్ధికి సంఘం కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని వీర శైవ సమాజం కుల బంధువులు కోరారు. ఆదివారం పట్టణంలోని నిరంజనమఠంలో కొడంగల్ మండల కమిటీ, కొడంగల్ పట్టణ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా గంతల వీర సంగప్ప, పట్టణ అధ్యక్షుడిగా శాంతును ఎన్నుకున్నారు. తాలూకా కమిటీలో దౌల్తాబాద్ మల్లేశం, సూరారం రాకేశ్, సురేష్, డాక్టర్ సంగమేశ్వర్, భద్రప్ప, సిద్ధిలింగంలను ప్రతిపాదించారు. మండల గౌరవ అధ్యక్షుడిగా మున్సిపల్ చైర్మ న్ జగదీశ్వర్ రెడ్డి, పట్టణ గౌరవ అధ్యక్షుడిగా ప్రింటింగ్ ప్రెస్ బస్వరాజ్ వ్యవహరిస్తారు. కార్యక్రమంలో బాలప్రకాశ్, నాగరాజు, జగదీశ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రాముడి జీవితం ఆదర్శం

ఊటుపల్లి మాజీ సర్పంచ్ నర్సింలు



ఆర్థిక సహాయం అందజేస్తున్న భీమయ్య

దోమ : రాముడి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఊటుపల్లి మాజీ సర్పంచ్ నర్సింలు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఊటుపల్లిలో జరుగుతున్న సంపూర్ణ రామాయణం వీధి నాటకానికి గ్రామానికి చెందిన మామిళ్ల భీమయ్య రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పురాణ, ఇతిహాస గాథలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని, నేటి కంప్యూటర్ యుగంలో వీధి నాటకాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం గ్రామంలో వీధి నాటకాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో నాటక బృందం సభ్యులు జంగయ్య, నారాయణ, అనంతయ్య, సత్యనారాయణ, ఆంజనేయులు, లక్ష్మయ్య, మల్లయ్య, గోపాల్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం



అవగాహన కల్పిస్తున్న ఆంజనేయరెడ్డి

కుల్కచర్ల: ధ్యానం చేయడం వల్ల ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని పిరమిడ్ స్పిరిచువల్ ధ్యాన సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్ల ఆంజనేయరెడ్డి అన్నారు. ఆదివారం చౌడాపూర్ మండలంలోని చాకల్‌పల్లి, మొగుల్లపల్లి, కిష్టంపల్లి, తదితర గ్రామాల్లో ధ్యానం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధ్యానం చేయడం వల్ల శారీరకంగా దృఢత్వం, మానసిక ప్రశాంతత కల్గుతోందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు సైతం నయమవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యుడు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు సన్మానం



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న మిత్రులు

తాండూరు: తాండూరు ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు శ్రీనివాస్‌ను సంఘం సభ్యులు, హరిహర ఆశ్రమం సభ్యులు సన్మానించారు. ఇటీవల ఆర్యవైశ్య సంఘం ఎన్నికలలో అలంపల్లి శ్రీనివాస్ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా మిత్రులు కలిసి శ్రీనివాస్‌ను సన్మానించారు. సన్మానించిన వారిలో వినోద్‌కుమార్, సురేష్, రాము తదితరులున్నారు.

రంజిత్‌రెడ్డి గెలుపునకు సమష్టిగా కృషి

యాలాల: జరగనున్న ఎంపీ ఎన్నికల్లో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపుకోసం ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తనయుడు శివారెడ్డి, రంజిత్‌రెడ్డి తనయుడు ఆర్యన్‌రెడ్డి పిలుపునిచ్చారు. యాలాల మండల కేంద్రంలో ఆదివారం మండల నాయకులతో సమావేశమయ్యారు. రంజిత్‌రెడ్డి గెలుపుకోసం చేపట్టాల్సిన ప్రణాళికపై చర్చించారు. కాంగ్రెస్ హామీలను క్షేత్రస్థాయిలో బలంగా తీసుకెళ్లడంలో నాయకులు, కార్యకర్తలు పోటీ పడాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, నిత్యావసర సరుకుల ధరల నియంత్రణ విఫలం, బీజేపీ అసత్య ప్రచారాలపై తిప్పికొట్టేలా ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు అక్బర్‌బాబా, కాంగ్రెస్ నాయకులు గురురాజ్ జోషి, మహిపాల్, రాపోలు నాగయ్య, మోయిజ్, శ్రీనివాస్, అహ్మద్, చందు, మారుతి, అశోక్, శేఖర్ తదితరులు ఉన్నారు.



కార్యకర్తలతో సమావేశమైన ఆర్యన్‌రెడ్డి

నియమనిష్టలతో అయ్యప్ప జన్మదినోత్సవం



కొడంగల్: విరాళం రసీదు ఇస్తున్న ఉమాపతి



కుల్కచర్ల: అయ్యప్పకు పూజలు చేస్తున్న భక్తులు

కొడంగల్: పట్టణ శివారులోని బండల ఎల్లమ్మ ఆలయం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయ ఆవరణలో అయ్యప్పస్వామి జన్మ దినోత్సవాన్ని భక్తులు ఆదివారం నియమనిష్టలతో నిర్వహించారు. గురుస్వామి ఉమాపతిగౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి పట్టణానికి చెందిన ఆడ్కి ఆనంద్ అండ్ బ్రదర్స్ రూ.1,00,111 విరాళంగా ఇచ్చారు. ఆలయ నిర్మాణం తొందరగా పూర్తి చేయడానికి దాతలు సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. అయ్యప్ప సేవా సమితి సభ్యులు, భక్తుల సహకారంతో పనులు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

కుల్కచర్లలో..

కుల్కచర్ల: అయ్యప్పస్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్పసేవా సమితి ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాదరావు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, కుల్కచర్ల మండల అయ్యప్పసేవా సమితి సంఘ అధ్యక్షుడు పటోళ్ల వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్ సౌమ్యారెడ్డి, సంఘ సభ్యులు ఈశ్వరయ్య, శివకుమార్, మోర శ్రీనివాస్, రాకేష్, గణేష్, నారయణ, చెన్నయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరం

ఇన్‌చార్జి అగ్నిమాపక కేంద్ర అధికారి గోపాల్

తాండూరు టౌన్ : వేసవికాలంలో అగ్నిప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాండూరు ఇన్‌చార్జి అగ్నిమాపక కేంద్ర అధికారి గోపాల్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం స్థానిక కార్యాలయంలో అమరులైన ఫైర్ సిబ్బందికి నివాళులర్పించారు. అగ్నిప్రమాదాల సమయంలో ఉపయోగించే పలు పరికరాలు, వాటి ఉపయోగం, ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలువురు స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ.. వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా సంభవించే ప్రమాదం ఉందన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఇంట్లో ఉండే గ్యాస్ సిలిండర్‌ను వినియోగించే విధానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ నెల 20వ తేదీ వరకు జరగనున్న అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా సినిమా థియేటర్లు, పెట్రోల్ బంక్‌లు, షాపింగ్ మాల్స్, బస్టాండ్, రైల్వే స్టేషన్లలో ప్రజలకు అగ్నిప్రమాదాల నివారణ, జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఫైర్‌మెన్లు అమర్‌నాథ్ రెడ్డి, సునీల్ కుమార్, నర్సింహులు, శ్రీనాథ్, హోంగార్డులు రఘుపతి రెడ్డి, తుకారాం, మధుసూదన్, వాజీద్ తదితరులు ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది